ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

పినపాక, జనవరి 8: మండల కేంద్రంలోని వెంకటేశ్వరపురం గ్రామం వద్ద పొలంలో దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ మృతిచెందిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మునిగెల భాస్కర్(35) ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. సోమవారం పొలంలో దమ్ము చేస్తుండగా ట్రాక్టర్‌కు మట్టి అంటుకొని బోల్తా పడడంతో భాస్కర్ అక్కడికక్కడే మృతిచెందాడు. చుట్టుపక్కలవారు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. హెడ్ కానిస్టేబుల్ దిలీప్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. భాస్కర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

యువతిని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

పర్ణశాల, జనవరి 8: యువతిని బెదిరించిన ఘటనలో ఓ యువకుడిపై కేసు నమోదు చేశామని దుమ్ముగూడెం సీఐ రమేశ్ సోమవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. దుమ్ముగూడెం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ యువతికి చర్ల మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన రాంకుమార్ అనే యువకుడు వరసకు సోదరుడు. ఆదివారం సాయంత్రం 6:30 సమయంలో ఆ యువతి ఇంటికి వచ్చిన రాంకుమార్.. పెద్దనల్లబెల్లిలో అన్నప్రాసన్న వేడుక ఉందని, అక్కడికి వెళ్దామని చెప్పి ఆమెను ఆటోలో ఎక్కించుకొని తీసుకెళ్లాడు. ఆ యువతి గ్రామ సెంటర్ వద్ద తన స్నేహితులు నలుగురిని ఆటో ఎక్కించుకున్నాడు. వేరేచోట కూడా తన ఫ్రెండ్స్ ఉన్నారని చెప్పి పెద్ద బంద్రేవు వైపు ఆటోను మళ్లించాడు. అయితే తాను రానంటూ ఆ యువతి గట్టిగా అరిచింది. ఆ యువతిని దింపేయాలని ఆ నలుగురు స్నేహితులు కూడా సూచించారు. అయినా రాంకుమార్ వినిపించుకోలేదు. కొంతదూరం వెళ్లాక ఆటోను ఆపి ఆమెను అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి తన కోరిక తీర్చాలంటూ ఆమె నోరు మూసి గొంతు పట్టుకునే ప్రయత్నం చేశాడు. అదే సమయంలో ముల్కనపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్‌పై అటువైపు రావడం చూసి రాంకుమార్ అక్కడి నుంచి పారిపోయాడు. సదరు యువతి తప్పించుకొని వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే, యువతి ఫిర్యాదు మేరకు రాంకుమార్‌పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు సీఐ రమేశ్ తెలిపారు. ఈ ఘటనపై గ్యాంగ్ రేప్ అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవంలేదన్నారు.

అక్రమంగా తరలిస్తున్న టేకు కలప పట్టివేత

పాల్వంచ, జనవరి 8: భద్రాచలం చుట్టపక్కన ప్రాంతం నుంచి మహబూబాబాద్ జిల్లాలోని గార్లకు అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను సోమవారం ఫారెస్టు అధికారులు పట్టుకున్నారు. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ వ్యాన్‌లో అక్రమంగా టేకు కలప తరలుతున్నదని సమాచారం అందుకున్న ఫారెస్ట్ రేంజర్ అనీల్, సిబ్బంది పాల్వంచ జాతీయ రహదారిలో కాపుగాసి పట్టుకున్నారు. రూ.లక్ష విలువైన కలపను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ మహేశ్‌ను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారయ్యారు. నిందితులను పోలీసులకు అప్పగించారు. కలపను పాల్వంచ కలప డిపోకు తరలించారు.

కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడి

బూర్గంపహాడ్, జనవరి 8: కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడిచేసిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కృష్ణసాగర్ అటవీ ప్రాంతంలో కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై నాగభిక్షం, సిబ్బందితో కోడిపందాల స్థావరంపై దాడిచేసి ఐదుగురు వ్యక్తులను, మూడు కోడిపుంజులు, రూ.3వేల నగదు, 9 సెల్‌ఫోన్లు, ఏడు మోటారుసైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశామని, మరికొందరు పరారయ్యారని, వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు సాగర్, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

దమ్మపేట రూరల్, జనవరి 8: మండలంలోని పార్కలగండి శివారులో తోటల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో కొత్తగూడెం సీసీఎస్ పోలీసులు సోమవారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న 8 మందిని, 7 సెల్‌ఫోన్లు, 8 మోటర్ సైకిళ్లు, రూ.25,130 స్వాధీనం చేసుకున్నట్లు సీసీఎస్ ఎస్సైలు ప్రవీణ్, సుమన్ తెలిపారు. దాడిలో సిబ్బంది రామకృష్ణ పాల్గొన్నారు.

45.5 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

భద్రాచలం, జనవరి 8: డొంకరాయి నుంచి హైదరాబాద్‌కు బజాజ్ డోమినర్ వాహనంపై తరలిస్తున్న 45.5 కిలోల ఎండు గంజాయిని సోమవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ ఆధ్వర్యంలో పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద ఉన్న చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బజాజ్ డోమినర్ వాహనంపై వస్తున్న ఇరువురు వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద 42.5కేజీల ఎండు గంజాయి పట్టుబడింది. వారిని విచారించగా హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన తన్నీరు మోహన్‌రావు, కుంచాల సాయికుమార్‌గా తెలిపారన్నారు. వారిని అరెస్ట్ చేసి, వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. గంజాయి విలువ రూ. 13లక్షలు ఉంటుందన్నారు. తనిఖీల్లో ఎస్సై గౌతమ్, సిబ్బంది హబీబ్ పాషా, రామకృష్ణ గౌడ్, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్ పాల్గొన్నారు.

భార్య కాపురానికి రాలేదని భర్త బలవన్మరణం

జూలూరుపాడు, జనవరి 8: భార్య పుట్టింటికి వెళ్లి కాపురానికి రాలేదని మనస్తాపం చెందిన భర్త ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలోని రాచబండ్ల కోయగూడెం కాలనీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఏన్కూరు మండలం గంగునాచారం గ్రామానికి చెందిన మల్కం బ్రహ్మం(32)కు జూలూరుపాడు మండలంలోని రాచబండ్ల కోయగూడేనికి చెందిన బుల్లి శిరీషతో 11ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీళ్లకు ఇద్దరు సంతానం. ఇటీవల బ్రహ్మం మద్యానికి బానిసవడంతో భార్య పుట్టింటికి వెళ్లింది. మనస్తాపం చెందిన బ్రహ్మం మద్యం తాగిన మత్తులో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి సోదరుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై బట్టు పురుషోత్తం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
INDUSIND BANK LTD.
LIGHT COMMERCIAL VEHICLE FOR SALE
1). ALU 2518 T, MODEL : 2020, TS04UD1681.
2). JCB 3DX, MODEL : 2019, TS04EX7587.
Cell:9959346687
D-NO-6-2-102/2ZP CENTRE NEAR SIDARDHA HOSPITAL KHAMMAM- 507002

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

న్యాయవాది మృతికి సంతాపం

కొత్తగూడెం టౌన్, జనవరి 8: కొత్తగూడెం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న తగిరేకర్ ముకుంద్‌రాజ్ (63) మృతికి కొత్తగూడెం న్యాయవాదులు సంతాపం ప్రకటించారు. సోమవారం తెల్లవారు జామున ఆయన మరణించడంతో ఆయన మృతికి సంతాపంగా కొత్తగూడెం న్యాయమూర్తులు, న్యాయవాదులు జిల్లా కోర్టు హాల్లో మౌనం పాటించారు. అనంతరం జిల్లా జడ్జి వసంత్ పాటిల్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్‌కుమార్ మక్కడ్ తదితరులు ముకుంద్‌రాజ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళర్పించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అందని రైతుబంధు

- పెట్టుబడి కోసం దళారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు
- యాసంగి సాగుపై తీవ్ర ప్రభావం

అన్నపురెడ్డిపల్లి, జనవరి 8 : వ్యవసాయాన్ని పండుగ చేయాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు కింద పెట్టుబడి సాయం అందజేయడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అరకొరగానే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసింది. ప్రతి వ్యవసాయ సీజన్‌లో కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు సాయం అందించింది. సీజన్‌కు ముందుగానే ఏటా వానాకాలం, యాసంగిలో రైతుల బ్యాంకు ఖాతాల్లో ఎకరాకు రూ. 5వేలు చొప్పున జమ అవుతుండేవి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరానికి రూ.15 వేలు జమ చేస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చి నెల రోజులు గడుస్తున్నా రైతులకు పెట్టుబడి సాయం అందలేదు. రైతుబంధు ఇప్పుడు.. అప్పుడు.. అంటూ వాయిదాలు వేస్తుండంటంతో అన్నదాతలు అయోమయానికి గురువుతున్నారు. ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికే పెట్టుబడి సాయం అందినట్లు రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, దమ్మపేట, ములకలపల్లి, అశ్వారావుపేట మండలాలకు చెందిన 41,806 మంది రైతులకు రైతుబంధు సాయం అందించేందుకు వ్యవసాయశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఇందుగాను ఈ సీజన్‌లో వీరికి రూ. 60,12,28,412 కోట్లు మేర సాయం అందించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం

ఏపుగా పెరిగిన వరినారు

16,552 మంది రైతులకు రూ 8,80,83,922 కోట్లు మాత్రమే ఖాతాల్లో జమయ్యాయి. గత నెల 9వ తేదీన రైతుబంధు నగదు జమ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు వేయకపోడంపై వివర్శలు వినిపిస్తున్నాయి. రైతులు పెట్టుబడి కోసం ఎదురు చూడకుండా వెంటనే నగదు అందజేయాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎస్పీ రోహిత్

కొత్తగూడెం టౌన్, జనవరి 8: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్పీ రోహిత్‌రాజు సూచించారు. విద్యార్థులు, క్రీడాకారులకు తమ శాఖ తరపున ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయనను జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జిల్లా క్రీడా సంఘాల సమన్వయ కమిటీ ప్రతినిధి పెద్దపాటి కాశీహుస్సేన్ సోమవారం ఎస్పీ కార్యాలయంలో పుష్పగుచ్ఛాన్ని అందించి విష్ చేశారు. జిల్లాలోని క్రీడలు, క్రీడాకారులు, క్రీడా కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాల గురించి ఎస్పీకి వివరించారు. అనంతరం ఇటీవల వైజాగ్‌లో జరిగిన జాతీయ స్థాయి రెజ్లింగ్ చాంపియన్‌సిప్‌లో 53 కేజీల విభాగంలో వెండి పతకం గెలుచుకున్న మానసను ఎస్పీ అభినందించారు. ఏఎస్పీ విజయబాబు, హోంగార్డ్స్ ఆర్ఐ నర్సింగరావు, సుధాకర్, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇనిగాల మొగిలి, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిహారిక పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

కలెక్టర్ ప్రియాంక ఆలకి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

ఎస్పీని కలిసిన ప్రముఖులు

కొత్తగూడెం క్రైం/ కొత్తగూడెం అర్బన్/సారపాక/ జూలూరుపాడు/ లక్ష్మీదేవిపల్లి/ మణుగూరు టౌన్/ దుమ్ముగూడెం, జనవరి 8: నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బిరుదురాజు రోహిత్‌రాజును జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు ప్రజల మన్ననలు మరింతగా పొంది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలు కప్పి సన్మానించారు. ఎస్పీని కలిసిన వారిలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ఎండీ హుస్సేన్, బండి రాజుగౌడ్, ఇమ్రాన్, మధుసూధన్‌రావు, జాహెద్, అన్వర్ పాషా, యాంపాటి సందీప్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెండ్యాల విజయభాస్కర్, డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఖమ్మం జోన్ ప్రెసిడెంట్ లయన్ కూరా శ్రీధర్, ఏఆర్ అదనపు ఎస్పీ విజయబాబు, హోంగార్డ్స్ అసోసియేషన్ బాధ్యులు నర్సింహారావు, సత్యనారాయణ, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య, కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్జి, కలెక్టర్లను కలిసిన ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, జనవరి 8: ఇటీవల ఏస్పీగా బాధ్యతలు స్వీకరించిన బిరుదరాజు రోహిత్‌రాజు సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, కలెక్టర్ ప్రియాంకలను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో జరుగుతున్న ప్రస్తుత పరిణామాలు, తాను నిర్వర్తించాల్సిన బాధ్యతలపై పలు ఆయన ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్లతో చర్చించి సలహాలు సూచనలు తీసుకున్నారు. అలాగే, నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రోహిత్‌రాజుకు ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, కలెక్టర్ ప్రియాంక శుభాకాంక్షలు తెలిపారు.

సింగరేణి సీఎండీని కలిసిన జడ్పీ, మున్సిపల్ చైర్మన్లు

కొత్తగూడెం టౌన్/ కొత్తగూడెం అర్బన్/ కొత్తగూడెం సింగరేణి/ టేకులపల్లి, జనవరి 8: సింగరేణి నూతన సీఎండీ బలరాంను జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి సహా ఇతర ప్రముఖులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనశాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన సీఎండీగా బాధ్యతలు చేపట్టినందుకు గాను ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముమ్ముందు మరిన్ని విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. సీఎండీని కలిసిన వారిలో టీబీజీకేఎస్ నాయకులు మోరె రమేష్, నాయకులు రజాక్, మసూద్, మాదా శ్రీరాములు, కౌన్సిలర్ బండారు రుక్మాంగదర్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు రాజేశ్‌నాయక్, గుగులోత్ మోహన్‌నాయక్, నందునాయక్, కుశనాయక్, రాందాస్ రాథోడ్, నెహ్రూ నాయక్, శ్రీకాంత్ నాయక్, మొక్కల ప్రేమికుడు, ప్రకృతి హరితదీక్ష వ్యవస్థాపకుడు నుర్వి రాజశేఖర్ ఐఎన్‌టీయూసీ నాయకుడు జే.శ్రీనివాస్, టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సర్పంచ్ మాలోత సురేందర్ తదితరులు ఉన్నారు.

సీఎండీని సన్మానిస్తున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

నర్సరీలను పరిశీలించిన అడిషనల్ డీఆర్డీవో

నర్సరీని పరిశీలిస్తున్న అడిషనల్ డీఆర్‌డీవో రవికుమార్

ఇల్లెందు రూరల్, జనవరి 8: మండలంలోని సుదిమళ్ల, సుభాశ్‌నగర్, బాలాజీనగర్, ఇందిరానగర్ గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నర్సరీలను జిల్లా అడిషనల్ డీఆర్‌డీవో రవికుమార్ సోమవారం పరిశీలించారు. ఆనంతరం సుభాశ్‌నగర్‌లో 'మన ఊరు-మనబడి'లో చేపడుతున్న పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట, జనవరి 8: ఏపీలోని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త రాజ్యలక్ష్మి దంపతులు సోమవారం అశ్వారావుపేట మండలం వినాయకపురం ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాధారణ ఎన్నికల్లో వైసీపీ అత్యధిక మెజారిటీతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

జూలూరుపాడు, జనవరి 8: మండలంలోని కరివారిగూడెం సంతానవేణుగోపాలస్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన శాంతిరాం గురుస్వామి దీక్షధారులకు ఇరుముడులు కట్టారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, సొసైటీ అధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అనంతరం మాలధారులంతా శబరిమల యాత్రకు తరలివెళ్లారు. అదేవిధంగా మండలంలోని బేతాళపాడు గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ నాయకుడు బొడ్డు కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, విజయాబాయి, దుద్దుకూరి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు

మణుగూరు టౌన్, జనవరి 8: వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు పేర్కొన్నారు. ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు మణుగూరు డీఎస్పీ ఆధ్వర్యంలో సీఐ రమాకాంత్, ఎస్సై శ్రీనివాస్ సోమవారం ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అతికించుకోవాలని సూచించారు. పోలీసుల తనిఖీల సమయంలో వాహనదారులు లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్సీ తప్పనిసరిగా చూపించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలి'

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 8: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించే వంట కార్మికులకు 5 నెలలుగా రావాల్సి వేతనాన్ని వెంటనే అందించాలని, పెండింగ్ బిల్లులను కూడా వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ అనుబంధ వంట కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి డిమాండ్ చేశారు. వేతనం సకాలంలో ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పాలు చేస్తున్నారంటూ మధ్యాహ్న భోజన కార్మికులు ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నూతన కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి డీఈవోకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నందున మెనూ చార్జీలు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మంగ, ప్రభావతి, సీత, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం, జనవరి 8: ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం భద్రాచలం గిరిజన గురుకులాల్లో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ స్టేట్ ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోస్-2024 కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరి బిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా ప్రణాళికను రూపొందించుకొని చదివితే విజయం సాధిస్తారని అన్నారు. పీవో మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న అంతర్గత నైపుణ్యాలు వెలికి తీసేందుకు ఇగ్నైట్ ఫెస్ట్ ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో గిరిజన గురుకులాల ఓఎస్‌డీ సీఈఎస్ సుమలత, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, మహబూబాబాద్ ఆర్‌సీవోలు వెంకటేశ్వరరాజు, డీఎస్ వెంకన్న, నాగార్జున, అగస్టీన్, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ మెండెం దేవదాస్, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

బేతంపూడి ఉర్సు ఉత్సవాలు

టేకులపల్లి, జనవరి 8: మండలంలోని బేతంపూడిలోని బిహారి బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరుగుతాయి. తొలుత కొత్తగూడెం సూపర్‌బజార్‌కు చెందిన సీ మాలిక్ నివాసం నుంచి పవిత్రమైన గంధాన్ని బేతంపూడి దర్గాకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి కాక హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొంటారు.

గంధం ఊరేగింపు

కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తించారు

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

భద్రాచలం/ పాల్వంచ, జనవరి 8: కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తించారని, పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు శ్రమించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజాపరిపాలన అందిస్తుందని ఆశిస్తున్నామని, ఆరు నెలల పాటు వారికి కూడా సమయం ఇచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయకుంటే, ప్రశ్నించడానికి వెనకాడమని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, బందెల నరసయ్య, ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీకుమారి, సారయ్య, ఏపూరి బ్రహ్మం, కమటం వెంకటేశ్వరరావు, ఎస్‌డీ సలీం పాల్గొన్నారు. పాల్వంచలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పార్టీ, సంఘం నాయకులు ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, రాహుల్, సుధాకర్, నాగరాజు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరం

కొత్తగూడెం క్రైం/ కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 8: కొత్త కొత్త కోణాల్లో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్స్ డీఎస్పీ ఏ.కృష్ణయ్య ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా అంశాలపై చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలకు గురికాకుండా మొబైల్ ఫోన్లకి, ఈ మెయిళ్లకి వచ్చే ఎస్ఎంఎస్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందికర సంఘటనలు ఎదురైనా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్‌లైన్ నెంబర్ 1098కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే 1930కి, పోలీస్ సహాయం కోసం 100కి కాల్